www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

### పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

### పేపర్ – I

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచనలు: **i)** మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

**ii)** పార్టు - A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

**iii)** పార్టు - B ప్రశ్నలకు అదే జవాబుపత్రంలో రాసి, జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

**I.** స్వీయరచన (30 మార్కులు)

అ) కింది ప్రశ్నలకు 5 – 6 వాక్యాల్లో జవాబులు రాయండి. **4 × 3 = 12**

**1.** 'ఆడినమాట తప్పగూడదు' ఎందుకో రాయండి.

**2.** 'ఉన్నఊరు కన్నతల్లితో సమానం' ఈ వాక్యాన్ని సమర్థిస్తూ రాయండి.

**3.** 'గోలకొండ పాదుషాలు సాహిత్యపోషకులు' అదెట్లో తెలపండి.

**4.** సామల సదాశివ కవితాశైలి గురించి వివరించండి.

ఆ) కిందివాటిలో ప్రతిభాగం నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి. **3 × 6 = 18**

**5.** తెలంగాణ తల్లి గొప్పదనాన్ని సొంత మాటల్లో రాయండి.

(లేదా)

'నగర గీతం' పాఠం ఆధారంగా నగర జీవనం ఎందుకు సంక్లిష్టమైందో విశ్లేషించండి.

**6.** నెల్లూరి కేశవస్వామి చార్‌మినార్ కథలకున్న ప్రాధాన్యం తెలపండి.

(లేదా)

'కొత్త బాట' పాఠంను బట్టి నేటి పల్లెల్లో వచ్చిన మార్పులను వివరించండి.

**7.** శ్రీరాముడి గుణగణాలు చాలా గొప్పవి - వివరించండి.

(లేదా)

హనుమంతుడు కార్యసాధకుడని రామాయణం ఆధారంగా నిరూపించండి.

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | గరిష్ఠ మార్కులు: 10

**II. పదజాలం**

అ) కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. $16 \times \frac{1}{2} = 8$

**8.** పెళ్లికి పోషాకులు కొంటారు. పోషాకులు అంటే అర్థం ఏమిటి? ( )

అ) వాహనాలు ఆ) పెళ్లి బట్టలు ఇ) తలపాగా ఈ) అల్మారా

**9.** 'వీడు' అంటే అర్థం ( )

అ) కీర్తి ఆ) పట్టణం ఇ) తోవలు ఈ) వీధులు

**10.** భారతీయ కులం గొప్పది. కులం పదానికి నానార్థాలు గుర్తించండి. ( )

అ) కులం, మేఘం, శరీరం ఆ) జాతి, గొప్ప, ఇల్లు

ఇ) వంశం, జాతి, శరీరం ఈ) పేరు, ఇల్లు, మేఘం

**11.** హరి పదానికి నానార్థాలు గుర్తించండి. ( )

అ) సంపద, లక్ష్మి, కోతి ఆ) విష్ణువు, లక్ష్మి, కోతి

ఇ) విష్ణువు, ఇంద్రుడు, గుర్రం ఈ) శివుడు, బ్రహ్మ, సింహం

**12.** 'హాటకం' పదానికి పర్యాయపదాలు ( )

అ) బంగారం, పొన్ను, కాంచనం ఆ) యుద్ధం, సమరం, రణం

ఇ) దారి, మార్గం, తోవ ఈ) సరిహద్దు, ఎల్ల, గుర్తు

**13.** మంజీర నది సొంపు చూడముచ్చట వేస్తుంది. గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి. ( )

అ) సంతోషం, ఆనందం ఆ) నీరు, జలం

ఇ) వంపులు, మార్గం ఈ) సోయగం, అందం

**14.** తెలంగాణ ఉద్యమానికి ప్రజల అండ తోడైంది. అండ పదానికి పర్యాయపదాలు గుర్తించండి. ( )

అ) నీడ, తోడు ఆ) శత్రుత్వం, నీడ ఇ) ధైర్యం, తెగువ ఈ) ఆసరా, తోడు

**15.** ఏడుపాయల్లో సంచరిస్తుంటే సంబురం అనిపించింది. 'సంబురం' పదానికి పర్యాయపదాలు గుర్తించండి. ( )

అ) సంస్కరణ, అందం ఆ) సంతోషం, ఆనందం

ఇ) బాధ, దుఃఖం ఈ) ఏదీకాదు

**16.** విభావళి అంటే? ( )

అ) కాంతుల వరుస ఆ) సూర్యకాంతి

ఇ) సూర్యుల వరుస ఈ) చంద్రకాంతి

**17.** జనాలను మహామారి పీడించేది. మహామారి పదానికి అర్థం గుర్తించండి. ( )

అ) దగ్గు ఆ) మశూచి ఇ) జ్వరం ఈ) కుష్టు

**18.** 'భాగీరథి' అనే పదానికి వ్యుత్పత్త్యర్థం ( )

అ) భాగ్యం కలిగించనిది ఆ) భగీరథుడి చేత తీసుకురాబడింది

ఇ) భాగ్యం కలిగించేది ఈ) భగీరథుడి చేత తీసుకురాబడనిది

www.eenadupratibha.net

**19.** 'పరాశర మహర్షి కుమారుడు' అనే వ్యుత్పత్తికి సమానమైన పదం- ( )

అ) పారాశర్యుడు ఆ) పరశురాముడు ఇ) చంద్రుడు ఈ) సూర్యుడు

**20.** బంగారం, ఉమ్మెత్త, సంపెంగ అనే నానార్థాలను ఇచ్చే పదాన్ని గుర్తించండి. ( )

అ) ఆశ ఆ) కనకం ఇ) అంబరం ఈ) పుష్పం

**21.** 'సాహిత్యం' పదానికి నానార్థాలు గుర్తించండి. ( )

అ) వేరగుట, హితము కోరేది ఆ) కలయిక, వాఙ్మయం

ఇ) హితం, సాధన ఈ) పుస్తకం, గ్రంథం

**22.** అందరికీ ఉచిత విద్యయని ముఖ్యమంత్రి ప్రకటించారు. 'విద్య' పదానికి వికృతి పదాన్ని గుర్తించండి. ( )

అ) విద్ద ఆ) విద్దె ఇ) విదె ఈ) విదియ

**23.** జన్నం పదానికి ప్రకృతి పదం- ( )

అ) జనుము ఆ) జాబిలి ఇ) యజ్ఞం ఈ) అన్నం

**ఆ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

1) యాది 2) నగారా

## పార్టు – B

### సమాధానాలు

8–ఆ; 9–ఆ; 10–ఇ; 11–ఇ; 12–అ; 13–ఈ; 14–ఈ; 15–ఆ; 16–అ; 17–ఆ; 18–ఆ; 19–ఆ; 20–ఆ; 21–ఆ; 22–ఆ; 23–ఇ.

1) **యాది:** చిన్నప్పటి విషయాలు యాదికి వస్తే ఎంతో సంతోషంగా ఉంటుంది.

2) **నగారా:** మన రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగడానికి ఇంకా సమయం ఉంది.

**రచయిత: జి. అంజాగౌడ్**